నేటి దినపత్రిక
18వ
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,8 డిసెంబర్ 2024 8 పేజీలు

# 65 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రీజినల్ విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారి వి.శ్రీరాం బాబుకి వేర్వేరు ప్రాంతాలలో రేషన్ బియ్యం అక్రమముగా నిల్వ ఉన్నట్లు శుక్రవారం రాత్రి వచ్చిన విశ్వసనీయ సమాచారం ప్రకారం వారి ఆదేశాల మేరకు భీమవరం పట్టణంలో మెంటేవారి తోటలో విజిలెన్సు, రెవిన్యూ ,పౌరసరఫరా అధికారులు తనిఖీ చేశారు.మద్ది వెంకట సుబ్బయ్య అనే వ్యక్తికి చెందిన 65 క్వింటాళ్ళ రేషన్ బియ్యం గొనె సంచులలో అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించి అతనిని ప్రశ్నించగా ఆతను భీమవరం పరిసర ప్రాంతాలలో కిలో రు.15లకు కొనుగోలు చేసి వాటిని సమీప ప్రాంతాలలో ఉన్న చేపల చెరువులుకు కిలో రు.22లకు అమ్ముచున్నట్లుగా తెలియచేసారు.ఈతనిఖీలో రు.2లక్షల60వేలు విలువ కలిగిన బియ్యం, రు.5వేలు విలువ కలిగిన ఎలక్ట్రానిక్ కాటా, రు.5వేలు విలువ కలిగిన సంచులు కుట్టు మెషిన్ సీజ్ చేసి మద్ది వెంకట సుబ్బయ్యపై నిత్యవసర వస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ తనిఖీ నందు విజిలెన్సు ఇన్స్పెక్టర్ పి.శివరామ కృష్ణ, సిఎస్ఆర్ఐ సురేష్ ,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా మెగా పేరెంట్స్ - టీచర్స్

# ఆత్మీయ సమావేశాలు

- ప్రభుత్వ బాలసదన్ చిన్నారులకు అమ్మగా మారిన కలెక్టర్
- తల్లిదండ్రుల నుండి విద్యావిధానంపై సలహాలు, సూచనలు స్వీకరణ





**దెందులూరు,మేజర్‌న్యూస్ :** చదువులో పోటీ పడడంతో పాటు ఆటలపై కూడా ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. దెందులూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన మెగాపేరెంట్స్ టీచర్స్ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బాలసదన్‌లో పిల్లలకు పేరెంట్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ ఎంతో అప్యాయతతో ఆ పిల్లలను దగ్గర ఉండి పాఠశాలకు తీసుకుని వచ్చారు. అనంతరం పాఠశాలలోని ప్రతీ తరగతి గదులను సందర్శించి ప్రతీ బెంచ్ దగ్గరకు వెళ్ళి ఎంతో ఆప్యాయతతో విద్యార్థినులతో కరచాలనం చేస్తూ, వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. దానితో పాటు వారి చదువు పట్ల ఆరా తీశారు. కలెక్టర్ దత్తత తీసుకున్న పిల్లలకు అందచేసిన సమగ్ర విద్యాప్రగతి పత్రాల హెూలిస్టిక్ కార్డులు) ను పరిశీలించి వారి విద్యాప్రగతి తీరును పరిశీలించారు. ఇంకా మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కష్టపడాలని సూచించారు. సంబంధిత కార్డులపై కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్సు సబ్జెక్టులో పిల్లలకు మరింత మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులు చదువులో పోటీపడి మంచి ప్రగతి సాధించాలని అదే సమయం లో ఆటలపై కూడా

- తరువాయి 2లో..

### తల్లిదండ్రులు అన్ని విషయాలలో

# భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా ఎస్‌పి నయీం అస్మి





**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు అన్ని విషయాలలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం స్థానిక రాయపేట ఎస్ఎన్ఎస్ మున్సిపల్ హై స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా పేరెంట్ టీచర్ ఆత్మీయ సమావేశంకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.తొలుతజిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సాధర స్వాగతం పలికారు.అనంతరం జిల్లాకలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.దగ్గరికి వెళ్లి విద్యార్థులను ఆప్యాయంగా పేర్లు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులతో కరచాలనం చేశారు. ఎస్ఎంసి చైర్ పర్సన్ ఏ.కరుణకుమారి అతిధులను వేదికపై ఆహ్వానించడంతో జిల్లా కలెక్టర్ జ్యోతిని వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థి చేసిన కూచిపూడి నృత్యప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల తల్లిదండ్రులు స్కూలు బాగోగులలో పాలుపంచు కోవాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలవ్యవహారశైలి,ఏం తింటున్నారు ,ఏం చేస్తున్నారు అనేది ఎల్లప్పుడూ గమనిస్తూ,వారికి మార్గ నిర్దేశం చేయాలన్నారు. మంచి, చెడు అలవాట్ల వ్యత్యాసాలను స్పష్టంగా తెలియ జేయాలన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల కారణంగా మీ స్నేహితులకు, తల్లిదండ్రులకు, సమాజానికి దూరం అవుతారని, తాత్కాలిక ఆనందాలు ఆక్షణం వరకేనని,తదుపరి జీవితాన్ని కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.అనంతరం

- తరువాయి 2లో..



### శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో

## ఎమ్మెల్యే ఆరిమిల్లి పూజలు

**తణుకు,మేజర్‌న్యూస్ :** శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి పర్వదినం సంధర్భంగా అత్తిలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయాన్ని శనివారం ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ దర్శించుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అత్తిలి మండల నాయకులు ఆనాల ఆదినారాయణ కొరుపిల్లి హరివర్రీశ్రీనుఆల్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

# హెచ్ఐవి రోగులకు అన్ని విధాల సాయం

: మంత్రి రామానాయుడు

- ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, నిత్యావసరాలు పంపిణీ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** హెచ్ఐవి బాధిత రోగులకు అన్ని విధాల సాయం చేస్తానని, మరీ ముఖ్యంగా గర్భిణీలకు శస్త్ర చికిత్స సమయంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అవసరమైన వైద్య సేవలు అందేలా చూస్తానని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. స్థానిక క్లాత్ అండ్ యారన్ మర్చంట్ భవనంలో శనివారం ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం, నిత్యవసర సరుకులను ఉచితంగా మంత్రి నిమ్మలరామానాయుడు, కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబులు పంపిణీ చేశారు. బాధితులకు భోజనాలు ఏర్పాటు చేసిన మంత్రి రామానాయుడు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మదర్ దేరిస్సా స్ఫూర్తితో 2005లో తన తండ్రి ధర్మారావు పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో హెచ్ఐవి బాధితులకు ఉన్న అదనపు పెన్షన్ ను రద్దు చేసిన ఘనుడు జగనని తెలిపారు.కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ మంత్రినిమ్మల రామానాయుడు తండ్రి పేరుతో స్థాపించిన ఫౌండేషన్ ద్వారాసేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహితునిగా నిమ్మల రామానాయుడు మెలుగుతారని ఎమ్మెల్యే సురేంద్రబాబు

- తరువాయి 2లో..



### నూజివీడులో కేంద్రీయ విద్యాలయం

## నిర్ణయం పట్ల ఎంపీ హర్షం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** నూజివీడులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో 8కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన జాబితాలో నూజివీడుకు స్థానం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర క్యాబినెట్ నిర్ణయంతో జిల్లా విద్యార్థులకు విద్యావకాశాలు అందుబాటులోకి

- తరువాయి 2లో..

# కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విద్యా ప్రమాణాలకు కృషి

**– జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ పి.దాత్రి రెడ్డి**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి చేయడానికితో పాటు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఇన్చార్జి ఐటిడిఏ పి.దాత్రి రెడ్డి తెలిపారు. శనివారం కె.ఆర్.పురం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల తెల్లం వారిగూడెం, బుట్టాయి గూడెం మండలాల నందు వివిధ పాఠశాలలో మేఘ పేరెంట్ ,టీచర్స్ సమావేశానికిక హాజరవ్వడం జరిగింది

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యాన్ని కలిగిన ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యా బోధనలు చేస్తున్నారని తెలిపారు. క్రీడా, సాంకేతి రంగాల్లో విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారు .ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా ప్రభుత్వ స్కూల్లో మరింత అభివృద్ధి చేయడంతో పాటు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని చెప్పారు. మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పేరుతో తల్లితండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా బోధనలపై తరచూ పర్యవేక్షణ చేస్తూ సమావేశం నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలో విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలలో మౌలిక సదుపాయాలు గురించి జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ పురం ఐటిడిఏ ఈ తాసిల్దారు ఎంపీడీవో ఎంఈఓలు పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులంలో
# మెగా పేరెంట్స్ సమావేశం



**పెదపాడు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, వట్లూరు నందు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వివిధ కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, సహపంక్తి భోజనాలు,తల్లిదండ్రులకు ఆటల పోటీలు, బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా విద్యా శాఖధికారి వెంకట లక్ష్మమ్మ ,ఆర్.డి.వో అంబరీష్ ,మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ సుబ్బారావు ,త్రీ టౌన్ సి.ఐ, పెదపాడు ఎం.ఈ.వోలు ఎస్.నరసింహమూర్తి, డి.వెంకట రమణ ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డివిజినల్ మేనేజర్ కె.లక్ష్మణరావు, స్టాఫ్‌రమేష్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి అన్నారు

## లక్ష్మణేశ్వరంలో ప్రత్యేక పూజలు చేసిన చైర్ పర్సన్



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని లక్ష్మణే శ్వరంలో గల శ్రీ దుర్గా లక్ష్మణే శ్వర స్వామిని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ శనివారం దర్శించుకున్నారు. షష్టి సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు చైర్ పర్సన్ కు సాదర స్వాగతం పలికారు.

## హెచ్ఐవి రోగులకు అన్ని విధాల సాయం

మొదటిపేజి తరువాయి

కితాబిచ్చారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులుఉన్నమట్లకబర్ధి,బోనం నరసయ్య, జీవి,కోడి విజయభాస్కర్, మహమ్మద్ జానీ, పొట్నూరి శ్రీనివాస్, పీతల శ్రీనివాస్, ఎర్రం శెట్టి పద్మారావు,ధనాన్నిసూర్య ప్రకాష్, దీప్తి అప్పారావు, కొమ్ముల మురళీకృష్ణ ,బోణం మునుసూబు, శిడగం సురేంద్ర, బిట్టా లక్ష్మీనారాయణ, మల్లంపల్లి పకీర్ బాబు, నీతినిడి రాజా,తదితరులు పాల్గొన్నారు.

### నూజివీడులో కేంద్రీయ విద్యాలయం
## నిర్ణయం పట్ల ఎంపీ హర్షం

మొదటిపేజి తరువాయి

రానున్నాయని ఎంపీ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే సిలబస్ ఉండాలన్న ఉద్దేశం తో కేంద్రీయ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ఆరునుంచి పదో తరగతి వరకు, ఒక్కో తరగతికి 50 మంది చొప్పున 250 మందికి చదువుకునే అవకాశం లభిస్తుందని ఎంపీ తెలిపారు. తన విజ్ఞప్తిని మన్నించి కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఎంపీ స్పష్టం చేశారు.

# యువత ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి



**నరసాపురం,మేజర్‌న్యూస్:** నెహ్రూ యువ కేంద్ర, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో వైయన్ కాలేజీలో నేషనల్ యూత్ ఫెస్టివల్ జరిగింది. జిల్లా యువ ఉత్సవ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా యువత ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, చదువుతో పాటు క్రీడలు,అన్నీ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొవాలని అన్నారు. జిల్లా యువ ఉత్సవ్‌కు విచ్చేసిన విద్యార్థులకు నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి సెంటర్, డి అడిక్షన్ సెంటర్ , అడలికెంట్ ఫ్రెండ్లీ హెల్త్ క్లినిక్, ఎస్.ఎస్.కే సెంటర్ ,ఎన్ఎల్ఈపి టిబి, ఏ.ఎల్.ఈ.పి. లేపర్సి హెల్త్ డిపార్ట్మెంట్లు అవగాహన స్టాల్‌లు ద్వారా ఆరోగ్యం,వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాస్వరూప్ , భూపతి నగర్ పి.హెచ్‌సి ఆసుపత్రి డా మోహన,ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి హెల్త్ కౌన్సెలర్ జి.జేసు ప్రసాద్ బాబు, భీమవరం ఎన్.ఎల్. ఈ.పి డిప్యూటీ పారమేడికల్ ఆఫీసర్ జె.రామ ప్రసాద్, ఐసిటిసి ఎల్‌టి. ఏం.ఏసుపాదం, ఎల్.బి.చర్ల హెచ్.ఈ. ఆర్.ప్రసన్న కుమార్, భీమవరం ఎస్.ఈ.ఓ భాస్కరరావు, ఎన్‌టిఈపి ఎస్‌టిఎస్ వై.జరసింహరావు, ఎస్‌టిఎల్ఎస్ బి.లక్ష్మి నారాయణ , ఎన్‌టిఆర్ కాలనీ పిహెచ్‌సి డిఈఓ డి.అరుణ , విహెచ్ఎస్ మెంటర్ లక్ష్మణ్,కేవైఎస్ఎస్ ఓఆర్‌డబ్ల్యూ పి.పద్మ , హెచ్ఎస్ బాల చంద్రుడు, ఎన్ఎఫ్‌సిపి యూనిట్ మోహనరావు, సిహెచ్ఓ లు, ల్యాబ్ టెక్నిషన్లు, ఏఎన్ఎంలు , ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశాలు

మొదటిపేజి తరువాయి

అసక్తి చూపాలని సూచించారు.ఈసందర్భంగా విద్యార్థినులతో మాట్లాడుతూ తనలాగా పిల్లలందరూ ఎదగాలని ఆకాంక్షించారు. 9వ తరగతి చదువుతున్న బాలసదన్‌కు చెందిన ఆర్. భూలక్ష్మి హెూలిస్టిక్ కార్డును పరిశీలించి విద్యపై పూర్తి ధ్యాస పెట్టి ఒక్కొక్క స్థానాన్ని ఎగబాకాలని సూచించారు.

**– పిల్లలతో మమేకమైన కలెక్టర్ –** పాఠశాలలో పిల్లలతో కలెక్టర్ మమేకమై వారు ప్రదర్శించిన ఆట పాటలను చూసి మురిసిపోయారు. వారిని ప్రోత్సహిస్తూ ఇదే స్ఫూర్తితో ముందు ముందు కూడా అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వారి చదువును పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు.విద్యావిధానంపై తల్లిదండ్రులు తగు సలహాలు, సూచనలు నిర్భయంగా తెలియచేయవచ్చని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, కార్యసాధన,దూరదృష్టిని అలవాటు చేయడమే ధ్యేయంగా జిల్లాలోని 1788 పాఠశాలల్లో ఈరోజు మెగా పేరెంట్స్,టీచర్స్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, డిఇవో వెంకట లక్ష్మమ్మ, డిసిపిఐ సూర్య చక్రవేణి, సిడిపివో విజయలక్ష్మి, పాఠశాల హెచ్.ఎమ్. పి.శ్రీదేవి పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు, పలువురు ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు అన్ని విషయాలలో భాగస్వాములు కావాలి

మొదటిపేజి తరువాయి

పాఠశాలప్రాంగణంలోవిద్యార్థుల తల్లులువేసిన రంగోలి ముగ్గులను, విద్యార్థులు తండ్రులు టగ్ ఆఫ్ వార్(తాడు లాగు పోటి)ను పరిశీలించి,విజేతలైనతల్లిదండ్రులతో పాఠశాలపై అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సిహెచ్ గీతా బాల పాఠశాల పనితీరు,అవసరమైన మౌలిక సదుపాయాలు, చేపట్టవలసిన కార్యాచరణ ప్రతిపాదనలతో కూడిన పాఠశాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పూర్వ విద్యార్థి డాక్టర్ సోనియా మాట్లాడుతూ ఒక లక్ష్యంతో చదువుతే జీవితంలో అనుకున్నది సాధించగలమని, నేను ఇదే పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి ఈరోజు డాక్టర్ను కాకలిగానని చెపుతూ విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. ఒక విద్యార్థిని తల్లి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాగా చదువు చెబుతున్నారని, కానీ పాఠశాలలో కొందరు విద్యార్థులు గ్రూపులుగా ఉంటున్నారని, ఇది మంచి పరిణామం కాదని, మనమందరం ఒకటే అనేభావంతో ఉండాలని సూచించారు.తర్వాత ఎస్ఎంసిచైర్పర్సన్ తల్లిదండ్రులు, ఆహ్వానితులు, ఉపాధ్యాయులచే పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపుతానని, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. చివరిగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాన్ని ఆహ్వానితులు, తల్లిదండ్రులు, దాతలు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేయడంతో కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లావిద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ గీత బాల, ఎస్ఎంసి చైర్పర్సన్ ఏ.కరుణ కుమారి, ఎంఈఓ జి.జాన్ ప్రభాకర్,తహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, ఎంఈఓ పుష్పరాజ్యం, డీఎస్పీ డాక్టర్ శ్రీ వేద, పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పూడిక తీత పనులు పరిశీలించిన కమిషనర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పలువార్డుల పరిధిలో ప్రధాన డ్రైనేజీ లను,డ్రైనేజీ పూడికతీత పనులను మున్సిపల్ కమిషనర్ ఎం.ఆంజయ్య శనివారం పరిశీలించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతు పారిశుధ్య పనులనుపై ఎటువంటి నిర్లక్ష్యం వహించ వద్దని, డోర్ టు డోర్ తడిచెత్త పొడి పొడిచెత్త వేరు వేరుగా సేకరణకు సంబంధించి పురోగతిని ప్రతి పనివారిని ఆయన అడిగి తెలుసుకున్నారు. దోమల నిర్మూలనకు గాను యం యల్ ఆయిల్ స్ప్రే చేయించారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్, పాత్రుడు సానిటరి మేస్త్రి కిషోర్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# 13 నుండి అభినయ నృత్యభారతి 29వ వార్షికోత్సవ వేడుకలు





ఏలూరు,మేజర్‌స్యూస్ : నగరానికి చెందిన ప్రముఖ నృత్యసంస్థ అభినయ నృత్యభారతి,ఏలూరు 29వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 13,14,15 తేదీలలో హేలాపురి లయన్స్ క్లబ్,సర్వీస్ , లయన్స్ జిల్లా 316జి దీపక్ నెక్సజెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్ణ భక్తుల సేవా సంక్షేమ సంఘం, ఏలూరు వారి సహకారంతో అశోక్ నగర్ శ్రీ శలా నాగకోటేశ్వరరావు కల్యాణ మండపం నందు నిర్వహిస్తున్నట్టు సంస్థ గౌరవ అధ్యక్షులు అంబికా కృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షులు మనోహర్ గోపాల్ లునాని, వ్యవస్థాపక కార్యదర్శి నాట్యాచార్య లయన్ దువ్వి హేమసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాస్త్రీయ నృత్య రీతులకు చెందిన యువ కళాకారులు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేస్తున్నారని,ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందినసుమారు 400మంది చిన్నారులు నృత్యపోటీలకు విచ్చేస్తున్నారని, విజేతలకు బహుమతులు, నర్తకులకు నృత్య కౌముది అవార్డులు,వివిధ రంగాల ప్రముఖులు 12 మందికి సేవా తపస్వి అవార్డులు, నృత్య రంగానికి చెందిన10మంది నాట్యాచార్యులకు నృత్య తపస్వి అవార్డులు అందించనున్నా మని తెలిపారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు, లయన్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు,సెక్రటరీ లేళ్ల వెంకటేశ్వరరావు,సకల కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దువ్వి రామారావు,హేలాపురి లయన్స్ అధ్యక్షులు లయన్ పి.వి.రమణ, సర్ సి.ఆర్.ఆర్.పి.జి.కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాస్, మానవత విద్యా కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు తెలిపారు.

# గురుస్వామి నేతృత్వంలో శబరిమలైకు పయనమైన అయ్యప్పలు



ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్: నలుబది దినములు అకుంఠిత దీక్ష చేపట్టి,కఠిన నియమాలను ఆచరించడంతోపాటు, ప్రతినిత్యం మూడు మార్లు చన్నీళ్ల స్నానమాచరించి, శ్రద్ధా భక్తితో అయ్యన్ అయ్యప్పన్ ను కొలిచి, అయ్యప్ప దీక్షాదారులు (మాలదారులు) ఇరుముడులతో సుందర రూపుడైన ఆఅయ్యప్పను దర్శించుకునేందుకు సన్నిధానానికి గురుస్వామి పలగాని రాంబాబు గురుస్వామితో శనివారం పయనమయ్యారు. స్థానిక శ్రీ గంగా అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ని అయ్యప్ప మందిరం వద్ద ఆలయ అర్చకులు వేదాంతం శ్రీనివాసమూర్తి అయ్యప్పకు పూజలు నిర్వహించారు. అనంతరం అప్పారావు గురుస్వామి, వాకా సక్కేశ్వరరావు గురుస్వాముల నేతృత్వంలో ఇరుముడులు జరిగాయి. అనంతరం స్థానిక మెట్ల కోనేరు (వరాహ పుష్కరిణి) సమీపంలో స్వయంభువుగా వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి ఆశీస్సులు అనంతరం మందాడ రాజు స్వామి,పలగాని నందీశ్వర, ముసునూరు సతీష్ స్వామి, నంజం రామకృష్ణ స్వామి, చిట్టిబొమ్మ ప్రసాద్ స్వామి శబరి యాత్రకు పయనమయ్యారు.

## వాహనాలు తనిఖీ చేసిన రవాణా అధికారులు

**- 45 కేసులు నమోదు**

**: రూ 3లక్షల 50 వేలు అపరాధ రుసుం**



**మండవల్లి,మేజర్ స్యూస్ :** మండలంలోని లోకుమూడి దత్తాశ్రమం నందు ఏలూరు జిల్లా డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ ఎస్కే కరీం ఆదేశాల మేరకు బ్రేక్ ఇన్స్పెక్టర్లు జి స్వామి, ఎన్ నెహ్రూ, ప్రజ్ఞలు జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో 45 కేసులు నమోదు చేసి రూ 3 లక్షల 50 వేలు అపరాధ రుసుము విధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బ్రేక్ ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ధృవికరనపత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని లేకుంటే ప్రమాదాల బారిన పడతారని ప్రయాణికులను హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాల్లో కార్పొరేట్ స్కూళ్లను మించి సౌకర్యాలు





**భీమడోలు,మేజర్ స్యూస్ :** ప్రభుత్వ పాఠశాల్లో కార్పొరేట్ స్కూళ్లను మించి సౌకర్యాలు ఉన్నాయని, తామంతా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమే అని భీమడోలు తహసిల్దార్ బి.రమాదేవి అన్నారు. శనివారం భీమడోలు హైస్కూల్లో హెచ్ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్స్ పేరెంట్స్ ఆత్మీయ సమావేశంలో తహసీల్దార్ పాల్గొన్నారు. తొలుత పాఠశాల ఆవరణలో పేరెంట్స్ ఆటల పోటీలు, టాగ్ ఆఫ్ వార్ పోటీలను అదేవిధంగా విద్యార్థుఖల రంగవల్లులను తహసీల్దార్ తిలకించారు. తరగతి గదులలో విద్యలో వారి పురోగతి రికార్డులను తహసీల్దార్ పరిశీలించారు.పలువురు విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని, తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉంటూ వారి అభిరుచులు గమనించలన్నారు. విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడలలో ప్రతిభ చాటాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు,ఇంచార్జ్ హెచ్ఎం అహ్మద్, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్, సభ్యులు, గ్రామపెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాలికల విద్య ఆవశ్యకతపై అవగాహన



**ఏలూరు,మేజర్‌స్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మధ్యాహ్నం నవంబర్ 25 నుండి ఈ నెల 23 వరకు నిర్వహిస్తున్న నేషనల్ జెండర్ క్యాంపెయిన్ నయి చేతన 3.0 లో భాగంగా బాలికల విద్య ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త, వృక్షశాస్త్ర అధ్యాపకులు టీ.వీ.ఎస్ పద్మావతి మాటాడుతూ సమాజ అభివృద్ధికి బాలిక విద్య ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు.వాణిజ్య శాస్త్ర విభాగ అధ్యాపకులు ఎస్. సుస్యలత మరియు డి.సుజాత మాట్లాడుతూ ఒక స్త్రీచదువుకుంటే ఆమె కుటుంబం మొత్తం విద్యావంతులవు తారని తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు. రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకులు టి వెంకట దుర్గాప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి బాలికల విద్యకు సంబంధించిన అనేక చట్టాలను వివరించారు. తదుపరి బాలికల విద్యపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించబడ్డాయి. అనంతరం విద్యార్థులందరూ బాలికల విద్యను ప్రోత్సహించడానికి, సమాజాన్ని చైతన్య పరచడానికి తనవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు

## తెలంగాణ మద్యం కలిగివున్న వ్యక్తి అరెస్టు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలో దర్భగూడెం గ్రామంలో 25 సుంకం చెల్లించని (ఎన్ డి పి ఎల్) తెలంగాణ మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసినమని సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలియజేశారు. ఈ దాడులలో ఎస్సై జి.వెంకటలక్ష్మి, ఎస్ఎన్ఎస్ సుబ్రమణ్యం,సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం




**జంగారెడ్డి గూడెం,మేజర్ స్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ జంగారెడ్డి గూడెం డిఎస్పీ యు రవిచంద్ర ఆధ్వర్యంలో జంగారెడ్డి గూడెం ఇన్స్పెక్టర్ వి కృష్ణ బాబు,ఎస్ఐ జబ్బీర్ గురుకుల పాఠశాలలో మీటింగ్ లో పాలు పంచుకొని డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో డిఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో అనే అంశంపై విద్యార్థిని,విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలను గురించి ఆరోగ్య సమస్యలను గురించి వివరంగా వివరించినారు. మత్తు పదార్థాల వలన నాడీ వ్యవస్థ దెబ్బతిని సరిగ్గా చదువు కోరని ఆరోగ్యం పాడువుతుందని విషయాలను గురించి తెలియ చేశారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అనర్ధాలను గురించి గోడ పత్రికల ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనను కల్పించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లను గురించి విద్యార్థినులకు అవగాహనను కల్పించారు. ఏదైనా ఆపద సమయంలో అత్యవసరముగా పోలీసు వారి సేవలు వినియోగించుకొనుట కొరకు డయల్ 112కు సమాచారం అందించిన పది నిమిషాల వ్యవధిలో పోలీసు వారు మీకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాట్స్ అప్ నెంబర్ 9550351100 కి సమాచారం అందించిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పిల్లల భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలి





**– టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు**

**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** పిల్లల భవిష్యత్తుకు తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ అన్నారు.మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం-బడివైపు ఒక అడుగు మెగా టీచర్స్ పేరెంట్స్ సమావేశం ముదినేపల్లి ,వడాలి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈసమావేశంలో పాల్గొన్న నరసింహారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు పంపడమే కాకుండా వారు ఏవిధంగా పాఠశాలకు హాజరై చదువుతున్నారో గమనించుకోవాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా సిద్ధం చేసి మంచి తాగు నీటిని అందించాలన్నారు.

పాఠశాలలఅభివృద్ధికి పేరెంట్స్ సూచనలు , సలహాలు ఇవ్వాలని కోరారు.అనంతరం డొక్కాసీతమ్మమధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భుజించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మబిక్షాలు,పాఠశాలల హెచ్ఎంలు విజయ్ కుమార్ , ప్రభుదాస్ , ఎస్ఎంసి చైర్మన్లు గుర్రపు బాబి ,ఊసల గాలిబాబు ,డాక్టర్ అంబుల మనోజ్ ,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల జాగ్రత్తలు వహించాలి : ఎమ్మెల్యే కామినేని



**కైకలూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కైకలూరు మండలం భుజబలపట్నం గ్రామములో నిర్వహించిన మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం – బడి వైపు ఒక అడుగు, మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపడమే కాకుండా పాఠశాల యాజమాన్యం వారు నిర్వహించే ఇలాంటి పేరెంట్స్ మీటింగ్ లకి హాజరయ్యి పిల్లలు ఎలా చదువుతున్నారు అని తెలుసుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది కాబట్టి కొంత సమయమైన కేటాయించి పాఠశాలకి వెళ్ళాలి అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చాలా జాగ్రత్త వహించాలని క్రమ శిక్షణ,నిబద్ధత కలిగేలా విద్యతోపాటు శిక్షణ ఇవ్వాలని అన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ స్ఫూర్తితో మధ్యాహ్న భోజన పథకంలోని భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం వారు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు : తహశీల్దార్ సుందర రాజు



**ఇరగవరం,మేజర్న్యూస్ :** ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మండల తాహిసీల్దార్ యమ్.సుందర రాజు అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని కంతేరులో రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసారు. రైతులకు ధాన్యం సంచులు సరఫరాలో అసౌకర్యం కలిగించవద్దని అధికారులను ఆదేశించారు. పంట నాణ్యత, తేమ శాత పరీక్షలలో రైతులకు సరియైన అవగాహన కల్పించాలని చెప్పారు. ఆర్. బీ.కె కేంద్రాల పని తీరులో ఏమైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు సంబంధిత అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ పోతురాజు, వ్యవసాయధికారి రాఘవేంద్ర రావు,ఆర్ బీ కె సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మండలంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



అగిరిపల్లి,మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో అన్ని పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. పుష్పలత అధ్యక్షతన వహించారు. ముఖ్యఅతిధిగా ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ పాల్గొని డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో అనే అంశంపై విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలను గురించి, ఆరోగ్య సమస్యలను గురించి వివరంగా వివరస్తూ, మత్తు పదార్థాల వలన నాడీ వ్యవస్థ దెబ్బతిని సరిగ్గా చదువు కోరని, ఆరోగ్యం పాడువుతుందని, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అనర్ధాలను గురించి, గోడ పత్రికల ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనను కల్పించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లను గురించి విద్యార్థినులకు ఏదైనా ఆపద సమయంలో అత్యవసరముగా పోలీసు వారిసేవలు వినియోగించుకొనుట కొరకు డయల్ 112 కు సమాచారం అందించాలని, అందించిన పది నిమిషాల వ్యవధిలో పోలీసులు మీకు సహాయ,సహకారాలు అందిస్తారని, మీ చుట్టూ జరిగే అసాంఘిక కార్యకలాపాలు, అసాంఘిక చర్యలను గురించి పోలీసు వారికి సమాచారం కొరకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాట్స్ అప్ నెంబర్ 9550351100 కి సమాచారం అందించిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థిని,విద్యార్థులకు క్విజ్ పోటీలలో గెలపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ రాజు, తహసిల్దార్ పి ఎన్ వి ప్రసాద్, ఎంపీడీవో బి.భార్గవి, గ్రామ సర్పంచ్ చౌటపల్లి లక్ష్మీ ఎక్కడ బాబు,ఎం ఈ వి ఓ 1 కలపాల సర్వేశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆవుల నరేష్,విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఫ్రీ ప్రైమరీ స్కూలును సందర్శించిన కలెక్టర్ కె.వెట్రి సెల్వి



**దెందులూరు,మేజర్న్యూస్ :** దెందులూరులో నిర్వహిస్తున్న అంగన్వాడీ ఫ్రీ ప్రైమరీ స్కూలును శనివారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సందర్శించారు.ఆసమయంలోఆటపాటలతో అందిస్తున్న విద్యకు సంబంధించిన అంశాలను,శనివారం నేర్పించాల్సిన పాఠాలను అంగన్వాడీ టీచర్లనుఅడిగి తెలుసుకు న్నారు. పిల్లలందరూ చాలా యాక్టివ్ గా ఉన్నారని, వారికి మధ్యాహ్నం అందించే అనుబంధ పోషకాహారాన్ని అందరూ రుచికరంగా తినే విధంగా చూడాలని తెలియచేశారు. కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరిష్ ,డిఇవో వెంకటలక్ష్మమ్మ, తహసిల్దార్ సుమతి ,సిడిపివో విజయలక్ష్మి, డిసిపిఓ సూర్యచక్ర వేణి,సూపర్వైజర్ చిట్టెమ్మ, అంగన్వాడీ టీచర్ హైమావతి, ఉన్నారు.

# సంతోషకరమైన పండుగ క్రిస్మస్ : వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం,మేజర్ న్యూస్ :** క్రిస్మస్ అంటే సంతోషకమైన పండుగ, ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని, క్రిస్మస్ పండుగతో ప్రతి ఇంటా శాంతిసౌభాగ్యాలు నెలకొనాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఆర్ సిఎం చర్చ్ ప్రాంగణంలో ఐపీఏఎఫ్ఎఫ్సి దైవజనుల ఐక్య క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రేమభావాన్ని,సేవతత్పరతను, క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత ప్రీతికరమైన రోజని అన్నారు. సోదర, సోదరీమణులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలని, జీసస్ ఆశీర్వాదంప్రతిఒక్కరిపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో పీటార్ పుత్ర, ఐజాక్ పాల్, స్టాన్లీ థామస్, పిటి వర్గీస్, సువార్త రాజు, చిరంజీవి, చెరుకువాడ డేవిడ్ రాజు, జార్జి, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి విస్తరణలో అందరికీ న్యాయం : జెసి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని తాటాకులగూడెం నుంచి పోలవరం వరకు విస్తరించనున్న జాతీయ రహదారిలో భూములు ఇల్లు కోల్పోయిన వారికి న్యాయం చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి వెల్లడించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో తాటి యాకులగూడెం నుంచి పోలవరం వరకు నూతన జాతీయ రహదారి (365 బిబి) విస్తరణలో భాగంగా రెండో విడత గ్రామ సభలో పాల్గొని భూసేకరణ రికార్డులను పరిశీలించారు. భూమి కోల్పోయే బాధితులతో వ్యక్తిగతంగా మాట్లాడి నష్టపరిహారం వివరాలను తెలియజేశారు. భూయజమానులకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్లేవా జోజి, ల్యాండ్ ఎక్వేరిజేషన్ అధికారి పోతురాజు, జాతీయ రహదారుల విస్తరణ అధికారి కాజా, సర్వేయర్ అబ్రార్, విఆర్ఓ మాదురి సిబ్బంది పాల్గొన్నారు.

# కృషి పట్టుదలతో విద్య అభ్యసిస్తే విజయాలు సాధించవచ్చు





– శాసనసభ్యులు చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** కృషి పట్టుదలతో విద్య అభ్యసిస్తే విజయాలు సాధించి ఉన్నత శిఖరానికి చేరుకోవచ్చని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. శనివారం గిరిజన గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి ఉన్న లేకపోయినా విద్య ఉంటే ఎక్కడైనా ఎప్పుడైనా ఉన్నత శిఖరానికి చేరుకోవచ్చని సూచించారు. చిన్ననాటి నుంచి విద్య పట్ల అవగాహన పెంపొందించుకుని కృషి పట్టుదలతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాల చేరుకోవాలన్నారు. అలాగే తల్లిదండ్రులకు ఆటల పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ కలయికకు పండగ వాతావరణాన్ని తలపించేలా పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి ఉపాధ్యాయుల బోధనలను తల్లిదండ్రుల మనుషులోఆశయాలను తెలిసేలా కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించడం అభినందించ దగ్గ విషయమని పలువురు తల్లిదండ్రుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పిన్నమనేని మధు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వామి,ప్రత్యేక అధికారి,డి ఎల్ పిఓ.రజాఉల్లా, మండల విద్యాశాఖ అధికారి.శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి-2 బుచ్చిరాజు,ఈవోపి ఆర్ డి.నిఖిల్, ఉపాధ్యాయులు జాన్సన్ పిఈటి రమేష్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి



**పెనుగొండ,మేజర్న్యూస్:** మన దేవాలయాలను మనమే నిర్వహించుకోవాలనే సంకల్పంతో దేవాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి కోసం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ కార్యకారిణి సభ్యులు చింతాకుల గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్వహణ బాధ్యతను పూర్తిగా హిందూ సమాజానికి అప్పగించాలంటూ లక్షలాది హిందూ బంధువులతో హైందవ శంఖారావం పేరిట ఒక భారీ బహిరంగ సభ 5 జనవరి 2025 ఆదివారం రోజున విజయవాడలో జరగనున్నట్లు వారు తెలియజేశారు.హిందూ సంఘటన శక్తిని నిరూపించే ఈ మహా ఉద్యమంలో పెనుగొండ మండలం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చేయడం కోసం ఈ నెల 8 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు సిద్ధాంతం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ విజయ గోపాల స్వామి వారి దేవస్థానంలో హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది. ఈ సమ్మేళనంలో పేరవరానికి చెందిన శ్రీ సద్గురు గీతాశ్రమ పీఠాధిపతులు పూజ్యశ్రీ సత్యానందగిరి స్వామీజీ పాల్గొని అనుగ్రహ భాషణం చేయుదురు. కావున ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

## చిన్న వెంకన్న నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు



ద్వారకాతిరుమల,మేజర్న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు వేరు వేరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు విరాళాలను అందించారు. విజయవాడకు చెందిన చోడిశెట్టి నాంచారయ్య, నిర్మలాదేవి శనివారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారు ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కార్యాలయం నందు రూ1 లక్ష 116లు నగదు రూపంలో విరాళం ఆలయ సిబ్బందికి అందజేశారు. అలాగే విజయవాడ కు చెందిన దాత సోడిశెట్టి లక్ష్మణ స్వామి,వెంకట సుబ్బమ్మ దంపతులు శ్రీ స్వామివారి ఆలయ కార్యాలయం నందు రూ1 లక్ష 116లు విరాళాన్ని అందించారు. దాతలకు దేవాలయ సూపరింటెండెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం,విరాళ బాండు పత్రాలను శ్రీ స్వామి వారి ప్రసాదాలను అందించి వారిని అభినందించారు.

# సాయుధ దళాల సేవలను గౌరవిద్దాం

– పతాక నిధికి సహకరించాలి : జిల్లా కలెక్టర్




**ఏలూరు,మేజర్న్యూస్ :** సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించే నిధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్లాగ్ డే నిధికి విరాళ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ రక్షణలో సాయుధ దళాల పాత్ర వెలకట్టలేనిదన్నారు. దేశరక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన సైనికులను స్మరించుకునేం దుకు ప్రతీ ఏటా డిసెంబర్ 7వ తేదీన దేశవ్యాప్తంగా ఫ్లాగ్ డే నిర్వహించుకుంటున్నామన్నారు. అటువంటి త్యాగధనుల కుటుంబాలలో వారి పిల్లల స్కాలర్ షిప్స్, ఆడపిల్లలకు వివాహాలు మొదలైన కార్యక్రమాల కొరకు ఫ్లాగ్ డే ఫండ్ ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా మన సైనికులు దేశం సరిహద్దులలో పనిచేసిన ఉత్సాహంతో అదే స్ఫూర్తితో దేశంలో వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తమ అమూల్యమైన సహాయ సహకారాలు స్వచ్ఛందంగా అందచేస్తుంటారన్నారు. అటువంటి సైనికులు మాజీ సైనికుల సంక్షేమం పట్ల ఉద్దేశించిన ఫ్లాగ్ డే నిధికి మన వంతు సహకారం అందించడం పౌరులుగా మన కనీస బాధ్యత అని పేర్కొన్నారు. ఈ దృష్ట్యా జిల్లాలో గల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, అధికారులు ఫ్లాగ్ డే ఫండుకు విరివిగా చందాలు ఇచ్చి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి కె.వి. సాయి ప్రసాదరావు, పలువురు ఎన్ సి సి విద్యార్థినులు పాల్గొన్నారు.

## షష్టి సందర్భంగా పలు ఆలయాలు దర్శించుకున్న విప్ నాయకర్



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవాలు సందర్భంగా శనివారంపలు ఆలయాలను ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ సందర్శించి దైవ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టిడిపి,బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి పుట్టలో పాలు పోసి షష్టి ఉత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ఏలూరుజిల్లా ముదినేపల్లి మండలం సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లో వేంచేసి యున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 18 వరకు నిర్వహించనున్న షష్టి మహోత్సవాలను ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ స్వామివారి పుట్టలో పాలు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ సహాయ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి,సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్ ,ఎన్డిఏ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం .స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఉత్సవాల్లోని ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉత్సవ కమిటీ సభ్యులను, సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావు,ఉత్సవ కమిటీ సభ్యులు వెనిగళ్ళ సురేష్ ,నీలం శివరమేష్, పరసా కృష్ణ ,బూరుబోయిన సోనమ్మ ,కొట్టి సుబ్బలక్ష్మి, దగాని నాగలక్ష్మి ,బెజవాడ నాగ వెంకట రాధాకృష్ణ ,పరసా రమేష్ ,సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు ,చలసాని జగన్ మోహన్ రావు,అర్చక స్వాములు,ఎన్డిఏ నాయకులు పాల్గొన్నారు.

## న్యాయ వాదులకు మధ్యవర్తిత్వం పై అవగాహన సదస్సు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ , ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) షేక్ జియాద్దీన్ రాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ అమరావతి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏలూరు వారి ఆదేశాల మేరకు బార్ అసోసియేషన్లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జడ్జి షేక్ జియాద్దీ మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది ప్రత్యామ్నాయ వివాదల పరిష్కారం విధానంలో కీలక భాగమని, కోర్టు కేసుల పరిష్కారంలో ఇది కీలక భూమిక పోషిస్తుందని, ప్రస్తుత సమాజానికి ఇది చాలా అవసరం అని, ఈ మధ్యవర్తిత్వం వల్ల సమయం, కాలం ఆదా అవుతుందని, న్యాయవాదులు కక్షిదారులకు ఈ విధానం పై అవగానా కల్పించాలని, దీని వల్ల కక్షిదారులకు సత్వరా న్యాయం జరుగుతుందని తెలియసేసారు. అంతే గాక న్యాయవాదులకు మధ్యవర్తిత్వ విధానంలో అవలంభించాల్సిన పద్ధతులు, మెలుకువలు వివరించారు. ఈ సదస్సులో పాలకొల్లు బార్ ప్రెసిడెంట్ ఆర్. వి.సూర్యనారాయణ,ఇతర న్యాయవదులు పాల్గొన్నారు,

# అంగరంగ వైభవంగా షష్టి వేడుకలు





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అర్చకులు తనికెళ్ల రామకృష్ణ శర్మ శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వార్లకు వేదమంత్రాల నడుమ కళ్యాణం జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం ముఖ ద్వారం వద్ద ఉన్న సుబ్రహ్మణ్యస్వామి నాగేంద్రుడి పుట్టలో పాలు గుడ్లు సమర్పించిన భక్తులు పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జీలుగుమిల్లిఎస్.ఐ.పి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్స్ బందోబస్తు నిర్వహించారు. ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీశ్రీ జగదాంబ అమ్మవారిని కూడా భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే దేవతామూర్తులుగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ శ్రీ జగదాంబ అమ్మవార్లు ఇచ్చట కొలువై ఉన్నారని భక్తులు పేర్కొన్నారు. ఆలయ కమిటీ పెద్దలు కోరుకొండ జనార్దన్ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలపై అఘాయిత్యాలు - రక్షణ మార్గాలపై అవగాహన





**ఏలూరు,మేజర్‌న్యూస్:** సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో మహిళలపై అఘాయిత్యాలు చట్టపరమైన నిబంధనలపై డాక్టర్ శ్రీని మార్గదర్శకత్వంలో అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించింది.

ప్రిన్సిపల్ డా.సిస్టర్ మెర్సీ, వైస్-ప్రిన్సిపల్ డా.క్రిస్టియా డాక్టర్.ఏ .పద్మావతి, కోఆర్డినేటర్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్, డాక్టర్ సిహెచ్.సూర్య చక్రవేణి,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహిళా, శిశు సంక్షేమ శాఖ రిసోర్స్ పర్సన్ పాల్గొన్నారు. బాలిక,మహిళలు, స్త్రీలపై అకృత్యాలకు, నేరాలకు ఎలా గురికావచ్చు, ఆమె ఎలా రక్షించబడవచ్చు,గృహ హింస చట్టం వంటి అఘాయిత్యాల నుండి తనను తాను రక్షించుకోవడానికి అందుబాటులో ఉన్న వివిధ మార్గాల గురించి ఆమె విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కలిగించారు.

చివరగా హింస, వివక్ష లేకుండా జీవించే హక్కు ప్రతి వ్యక్తికి ఉందని తెలియచేశారు. ఆ సమీకరణ మీలాంటి యువతుల నుండి ప్రారంభం కావాలి అనివారిలో స్ఫూర్తిని నింపారు.దాదాపు 400 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు,ఉమెన్స్ స్టడీస్ సభ్యురాలు రాణి,ఇతర ఫ్యాకల్టీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు సిబ్బందిని, విద్యార్థులను పరీక్షా నియంత్రణాధికారి డా. సిస్టర్ సుశీల అభినందించారు.

## మీ పిల్లలకు బంగారు భవిష్యత్తు కోసం - బడి వైపు ఒక అడుగు



కలిదిండి, మేజర్ న్యూస్, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కలిదిండి మండలం ఆరు తగల పాడు గ్రామములో జిల్లా పరిషత్ హై స్కూల్ నిర్వహించిన మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం - బడి వైపు ఒక అడుగు, మెగా పేరెంట్స్,టీచర్స్. సమావేశంలో పాల్గొన్న పేరెంట్స్ కూటమి నాయకులు జక్కుల విజయకుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపడమే కాకుండా పాఠశాల అధ్యాపకులు నిర్వహించే ఇలాంటి పేరెంట్స్ మీటింగ్ లకి హాజరయ్యి పిల్లలు ఎలా చదువుతున్నారు అని తెలుసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది కాబట్టి కొంత సమయమైన కేటాయించి పాఠశాలకి వెళ్ళాలి అన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చాలా జాగ్రత్త వహించాలని క్రమ శిక్షణ,నిబద్ధత కలిగేలా విద్యతోపాటు శిక్షణ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అని శెట్టి శ్రీనివాస్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎన్ డి ఏ కూటమి నాయకులు, ,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంపై న్యాయ వాదులకు అవగాహన

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల పరిధిలో శనివారం కేసుల మధ్యవర్తిత్వంపై న్యాయ వాదులతో సంబంధిత న్యాయమూర్తులు అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు స్థానికన్యాయవాదులతో అవగాహన సదస్సు నిర్వహించినట్లుగా ఏడవ అదినపు జిల్లా జడ్జి ఎం.రామకృష్ణంరాజు తెలియచేశారు. కోర్టులలో కేసుల పెండింగ్ విపరీతముగా పెరిగిపోయాయని వీటిని త్వరతిగతిన పరిష్కరించడం కోసం 'మధ్యవర్తిత్వ కేంద్రాలు' ఎంతో ఉపయోగపడుతాయని తెలియజేశారు. సెక్షన్ 89 సిపిసి ప్రకారము కేసులను మధ్యవర్తి కేంద్రాలకు రిఫర్ చేయడం, రిఫర్ చేసే విధి విధానాలు, కేసుల రాజీకి అనుకూలమైన పరిస్థితులు, న్యాయవాదుల పాత్ర- న్యాయ సేవాధికార సంస్థ చేత నియమించబడిన శిక్షణ పొందిన మధ్యవర్తుల ద్వారా




మధ్యవర్తిత్వ కేంద్రాలలోకేసుల పరిష్కారాల పైన న్యాయవాదులకు అవగాహన కలిగించారు, తద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ చింతమనేని రమేష్, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు అబ్బినేని విజయకుమార్ మరియు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వొద్దు : ప్రత్యేక అధికారి అప్పారావు





**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ప్రస్తుత కాలంలో మొబైల్ వాడకం సర్వ సాధారణం అయిపోయిందని పిల్లలు మొబైల్ వినియోగాన్ని అరికట్టాలని ప్రత్యేక అధికారి సిహెచ్.అప్పారావు అన్నారు. శనివారం మండలంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమ్మేళనంలో అయన మాట్లాడారు. విద్యార్థులు చదువులో విశేషప్రతిభ చూపాలని సూచించారు. మంచి క్రమ శిక్షణతో ఉండాలిని కోరారు. తల్లిదండ్రులు పిల్లల చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. విద్యార్థుల ప్రవర్తన ఎలా ఉంది అనే విషయాన్నీ గమనించాలని తెలిపారు. మధ్యాహ్నం భోజనం, విద్యార్థుల ఆరోగ్యం తదితర వాటిపై అవగాహనా కలిగి ఉండాలని ఆయన సూచించారు కార్యక్రమంలో ఈప్రోగ్రాం కంట్రోలర్ వి.వి.నాగ రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, తాహిసీల్దార్ సుందర్రాజు,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జానా సతీష్ ,మండల విద్యాశాఖధికారి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండవల్లిలో మెగా పేరెంట్స్ సమావేశం





**మండవల్లి,మేజర్ న్యూస్:** ఎంపీపీ ఎస్ ఏ ఆర్ ఎమ్ హెచ్ డబ్ల్యు మండవల్లి మండలం పాఠశాల నందు మెగా పేరెంట్స్ డే మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండవల్లి మండల విద్యాశాఖ అధికారిని ఎస్ రత్నసునాదం ఎంఈఓ 2 హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ పిచ్చోడు,ఉపాధ్యాయిని ఎస్ జయశ్రీ, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వి విజయశాంతి, వైస్ చైర్మన్ కె శ్రీధర్ ఎస్ఎంసి సభ్యులు గ్రామ వైస్ సర్పంచ్ ఇంటి నాగరాజు ఎంపీటీసీ సభ్యులు చిన్ని కృష్ణ వార్డు సభ్యులు యెషయ తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హస్త కళల్లో మహిళలు రాణించాలి

- సేవా కేంద్రం విజయవాడ సహాయ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి




**చింతలపూడి,మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హస్తకళలను ప్రోత్సహిస్తున్నాయని మహిళలు హస్తకళలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని హస్త కళ సేవా కేంద్రం విజయవాడ సహాయ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి అన్నారు శనివారం చింతలపూడి లో వి కె యం ఫంక్షన్ హాల్ నందు డెవలప్మెంట్ కమిషనేర్ హ్యాండీక్రాఫ్ట్స్ వారి సహకారంతో ఎపిట్కో వారి ద్వారా హస్త కళాకారులకు ఒక రోజు సెమినార్ జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా హస్తకళా సేవ కేంద్రం విజయవాడ సహాయ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని హస్త కళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నుండి చేస్తున్నాము అని, హస్తకళలను కింద ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మహిళలు హస్త కళల్లో నైపుణ్యం పెంపొందించుకునేలా గురు శిష్య శిక్షణ ప్రోగ్రాం ని రెండు నెలల పాటు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న షేర్ అండ్ షేడ్ డైరెక్టర్ ఎపిట్కో కన్సల్టెంట్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ రానున్న కాలంలో చింతలపూడిలో సైతం హస్త కళ మహిళలు రాణించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.మహిళలు తమ ఉపాధి కోసం అష్ట కళలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆజాద్, జయా నంద్ , ఫిలిప్ టి.జెరూష్ ,సత్య వేణి తదితరులు పాల్గొన్నారు.

# కతోలిక న్యాయవాదుల జాతీయ సదస్సు ప్రారంభం





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** న్యాయం కోసం న్యాయవాదులంతా సేవలందించాలని ఒంగోలు సెషన్స్ జిల్లా జడ్జి దున్న రాములు అన్నారు. పెదవేగి మండలం సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీలోశనివారం కతోలిక న్యాయవాదుల జాతీయ సదస్సును సదస్సు జాతీయ అధ్యక్షులు ఫాదర్ సంతానం ఎస్ జి,ఆర్ సి ఎం ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరాజు అధికారికంగా ప్రారంభోత్సవం చేశారు. అతిథులుగా విచ్చేసిన ఒంగోలు సెషన్స్ జిల్లా జడ్జి దున్న రాములు మాట్లాడుతూ ప్రజలు, చట్టాలు, శిక్షలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మరో అతిథిగా విచ్చేసిన మద్రాస్ హైకోర్టు సీనియర్ కౌన్సిల్ హైజెక్ మోహన్ లాల్ మైనార్టీ హక్కులపై సుదీర్ఘంగా వివరించారు. కర్ణాటక హైకోర్టు అడ్వకేట్ రాబిన్ కృష్టఫర్ మాట్లాడుతూ మతమార్పిడి నిరోధక చట్టం ఆవశ్యకత అవగాహన పై వివరించారు. ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు మాట్లాడుతూ కతోలిక న్యాయవాదులు గురువులు కన్యస్త్రీలు పేదలకు న్యాయం చేసేందుకు తమ పూర్తి సహాయ సహకారాలు దేవుని ప్రేమను బట్టి అందించాలన్నారు. జాతీయ సదస్సులో స్టేట్ కన్వీనర్ ఫాదర్ డి.స్లీవరాజ్,కౌన్సిల్ డయాసిస్ లీగల్ కన్సల్టెంట్ అడ్వకేట్ జి.రోనాల్డ్ రాజు,ఫాదర్ బాబుఫ్రాన్సిస్,సుపీరియర్‌సిస్టర్ ఝాన్సీ, ప్రొవెన్షనల్ సిస్టర్ స్నేహగిల్,ఫాదర్ అనుక్షణ,దేశవ్యాప్తంగా కతోలిక న్యాయవాదులు, కన్యాస్త్రీలు, గురువులు హాజరయ్యారు. కతోలిక న్యాయవాదుల జాతీయ సదస్సు ఆదివారంతో ముగుస్తుందని పి ఆర్ ఓ ఫాదర్ టీ. ఇమ్మానుయేల్ నిర్వహణ బృందం సభ్యులు ఫాదర్ పి బాల ఫాదర్ జి మోజెస్ ఫాదర్ ఇంజే పాల్ ఫాదర్ జాకబ్ ఫాదర్ బాబు జార్జి తెలిపారు.

---

# మధ్యవర్తిత్వంపై అవగాహన అవసరం

### : న్యాయమూర్తి శ్రీనివాస్




**నరసాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవల సంస్థ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవల సంస్థ ఏలూరు వారి ఆదేశాల మేరకు శనివారం న్యాయ వాదులకు "మధ్యవర్తిత్వం 'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. శ్రీనివాస్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని,కోర్ట్ ల్లో పెండింగ్ లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా ఇరు పార్టీలకు కాలయాపన లేకుండా తక్కువ సమయంలో న్యాయం అందిచవచ్చునని, అన్నారు. కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించవచ్చును.

సెక్షన్ 89 సి.పి.సి,ఆర్డర్ 1 రూల్ 10 ప్రకారం న్యాయమూర్తి కి మీడియేషన్ కేసును రిఫర్ చేసే అధికారం ఉందన్నారు. 2023లో రూపొందిన మధ్యవర్తిత్వం చట్టం , దానిలోని అంశాలు వివరించారు. మధ్యవర్తిత్వ చట్టం పై ప్రతి న్యాయవాది అవగాహన కలిగి ఉండాలన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చేగొండి బాలాజీ, కార్యదర్శి ఆర్ పుల్లాజి,న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నట్లు న్యాయమూర్తి కె.శ్రీనివాస్ పత్రికలకు తెలిపారు.

---

## పంగిడిగూడెం హైస్కూల్‌లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని పంగిడిగూడెం హైస్కూల్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయులు పి. సురేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ విల్సన్, ద్వారకాతిరుమల సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్, సైబర్ క్రైమ్,సెల్ ఫోన్ వినియోగం గురించి తల్లిదండ్రులు, విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నెహ్రూ బాబు, మండల విద్యాశాఖధికారి పి. వెంకట్రావు, గ్రామ పెద్దలు వడ్లపూడి శ్రీనివాసరావు,వాసు,అశోక్, పాఠశాలయాజమాన్య కమిటీ చైర్మన్ మద్దాల రాజు, వైస్ చైర్మన్ నవీన, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో, టగ్ ఆఫ్ వార్‌లో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాలో అందరూ పాల్గొన్నారు.


---

# అధికారులు... ఏమిటీ చెత్త పనులు ?

### – డంపింగ్ యార్డులు ఉన్నా వినియోగం సున్నా !

**ఇరగవరం,మేజర్ న్యూస్ :** 'ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుదాం. చెత్త చెదారాలు కాల్వల్లో వేద్దాం' అన్నట్టుంది అధికారుల తీరు. ఎన్నో లక్షలాది రూపాయలు వెచ్చించి పారిశుధ్యం పనులు చేస్తున్నారు. కానీ అధికారుల పర్యవేక్షణ కరువై పారిశుధ్యం కాస్తా కాలుష్యనికి నిలయంగా మారుతున్నాయి. దీనికి ఉదాహరణ మండల కేంద్రమైన ఇరగవరం, కంతేరు గ్రామాల్లో చెత్తను ఎత్తి గోంతేరు నీటి పారుదల డ్రైన్లో వేస్తున్నారు చెత్త చెదారలు కుళ్ళి దుర్గంధం వెదజల్లుతున్నాయి. పట్టుకొమ్మలు అన్నట్లుగా ఉండే గ్రామాలు ప్రజా ప్రతినిధులు, అధికారులవల్ల విష కొరల్లో చిక్కుకుంటున్నాయి. దాహం వేస్తే పంట పొలాల్లో ఉండే చిన్న కాలువల్లో నీటిని త్రాగి దాహం తీర్చుకునే రోజులు నుండి చేత్తో మంచి నీరు బాటిల్ పట్టికెళ్లే స్థాయికి దిగజారాం. మన పరిసరాలు శుభ్రం గా ఉంచుకుంటే సరిపోతుంది. అనుకుని మన చుట్టూ ఉండే వనరులను కలుషితం చేస్తున్నాం. కట్టడి చేసేవారు కునికిపాట్లు పడితే కార్మికులు మొద్దు నిద్రలో ఉన్నారు. అధికారులు భాధ్యతయుతంగా వ్యవహరిస్తే కొంత మెరుగుపడవచ్చని పలువురు సూచిస్తున్నారు





---

## వైభవంగా కైకరం షష్ఠి ఉత్సవాలు





**ఉంగుటూరు,మేజర్ న్యూస్:**కైకరం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ 90వ షష్ఠి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం తెల్లవారుజామున స్వామి వారి కల్యాణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మార్గశిర శుద్ధ షష్ఠి నుంచి ఏడురోజులపాటు మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. 16ఎ జాతీయ రహదారి పక్కనున్న కైకరం హైస్కూల్ ప్రాంగణంలో షష్ఠి ఉత్సవ తిరునాళ్ళ, నిత్యం ఒక్కో సంస్కృతి కార్యక్రమం నిర్వహించడం ఈ ఆలయ ఆనవాయితీ అని,భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా శ్రీనాగమ్మతల్లి, శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు భక్తులచేత పూజలు అందుకుంటున్నారని నిర్వాహకులు తెలిపారు. తిరునాళ్లకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ, పోలీసు, పంచాయతీ, పలు శాఖలు సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని అధికారులు వెల్లడించారు. డీఎస్పి శ్రావన్ కుమార్ నేతృత్వంలోని ఉంగుటూరు, భీమడోలు సర్కిల్ పోలీసులు గస్తీ నిర్వహించారు.

## ఘనముగా సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణ మహోత్సవం



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయాల్లో ఒకటైన రాణిచిన్నమ్మ రావు పేటలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి కళ్యాణ మహోత్సవములు 4వ తేదీ నుండి అత్యంత వైభవముగా నిత్యాభిషేకాలతో స్వామివారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మూర్తి తెలిపారు. 4వ రోజు ఆలయ ప్రాంగణం శుభ్రపరిచి అరటి బోధలు, మామిడి తోరణాలు, విశేష సుగంధ భరిత పుష్పమాలికలతో మేర మెట్లు కొలిపె విద్యుత్ దీపాలంకరణలతో ముందుగాఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్వామి అమ్మవార్లను ఉంచి అర్చకులు వేద పండితులు వేద మంత్రంతో శుభ ముహూర్త సమయానికి స్వామి అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర బెల్లం దరింపజేసి కళ్యాణ తంతును అత్యంత వైభవముగా నిర్వహించారు.

ఆలయ ఈవో సత్యనారాయణమూర్తి కళ్యాణోత్సవములో పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. కళ్యాణ తంతును వీక్షించిన భక్తులు మంత్రముగ్ధులై స్వామివారి అమ్మవార్లను పూజించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ క్రమంలో ఆలయ సిబ్బంది భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాట్లు చేశారు. నేటి ఉదయం 8 గంటలకు కావిడివోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కావిడి ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ వర్గాలు తెలిపాయి.

## నేడు భీమడోలు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ నిలిపివేత

**భీమడోలు,మేజర్‌న్యూస్:** భీమడోలు 220/132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోగల కొన్ని ప్రాంతాలలో మరమ్మతుల కోసం 8వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్కో భీమడోలు ఎడిఇ. గోపాలకృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా విద్యుత్ స్తంభాలపై గల కండక్టర్ల మార్పిడి చేయనున్నామన్నారు.

దీని కారణంగా భీమడోలు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని సూరప్పగూడెం, పాతూరు, భీమడోలు, దిగుడుపాటి దిబ్బల ఆవాస ప్రాంతం, పొలసానిపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుం దన్నారు. విద్యుత్ వినియోగదారులు. సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# లక్ష్మణేశ్వరంలో వైభవముగా షష్టి ఉత్సవం







**– అఖండ అన్నసమారాధన నిర్వహించిన చాగంటి**

**: పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు**

**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని లక్ష్మణే శ్వరంలో గల శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి ఆలయంలో శనివారం షష్టి ఉత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళి కృష్ణ, ఆయన సోదరుడు చాగంటి పార్థసారథి దంపతులు శుక్రవారం రాత్రి ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి తండ్రి చాగంటి ఉమా నాయుడు జ్ఞాపకార్థం అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంత గ్రామాల నుండి వేలసంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలలో పాల్గొన్న అనంతరం అన్న సమారాధనలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సినీ గాయకురాలు మధుప్రియ పాటలు ప్రేక్షకులను అలరించాయి. ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, విద్యావేత్తలు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పచ్చమట్ల ధర్మరాజు,దేవ వరప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలిగినిడి చిదంబరం,సినీరంగ ప్రముఖులు పోలిశెట్టి నాగ శేషు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## పాఠశాలకి వెళ్ళి పిల్లలు ఎలా చదువుతున్నారో తెలుసుకోవాలి



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాను సారం కైకలూరు మండలం రామవరం గ్రామములో నిర్వహించిన మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం – బడి వైపు ఒక అడుగు, మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ జి మణి, వైస్ చైర్మన్ యెరిచర్ల శేఖర్, సర్పంచ్ జి మరియమ్మ. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపడమే కాకుండా పాఠశాల యాజమాన్యం వారు నిర్వహించే ఇలాంటి పేరెంట్స్ మీటింగ్ లకు హాజరయ్యి పిల్లలు ఎలా చదువుతున్నారో తెలుసుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది కాబట్టి కొంత సమయం కేటాయించి పాఠశాలకి వెళ్ళి పిల్లలు ఎలా చదువుతున్నారు, వాళ్ళ ప్రవర్తన ఎలా ఉంటుందో తెలుకోవాలని అన్నారు.

అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలోని భోజనాన్ని పిల్లలతో పాటు వచ్చిన అతిథులు, తల్లిదండ్రులు కలిసి భుజించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు మద్దు ప్రభాకరరావు, మాజీ ఎంపీటీసీ కమతం కుటుంబ రావు, గ్రామ యువ నాయకులు అక్కినేని శివసాయినాథ్, టిడిపి మండల ఉపాధ్యక్షులు తాళ్లూరి రాజేష్, ప్రధానోపాధ్యాయులు జి కిరణ్ కుమార్, పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, గ్రామ యూత్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, ఉపాధ్యాయిని – ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ స్కూల్లో మెగా పేరెంట్స్ డే



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కస్తూరిబా హైస్కూల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ డే ను శనివారం నిర్వహించారు. ఇదే హై స్కూల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు నల్లంరాజు ఆహ్వానించి వారి సందేశాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. చదువుతున్న విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా వివరించారు. ప్రతిభ కనబరిచినవిద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు, మినీ రాజ్యాంగ ప్రతిని అందించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతుల అందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులుచేశారు. ఈ కార్యక్రమంలో సుప్రియ, సోనీ, నాగిని, కృపావరం, సురేష్, అశోక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## 15న సేవ్ ద గర్ల్ చైల్డ్ 2కే రన్ విజయవంతానికి మంత్రి రామానాయుడు పిలుపు

**– హాజరుకానున్న హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితతో పాటు పలువురు ప్రముఖులు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఆడపిల్లలను రక్షించుకుందాం... భ్రూణ హత్యలు నిర్మూలిద్దాందాడులు,అత్యాచారాలు,హత్యలను అరికడదామనే నినాదంతో పాలకొల్లులో ఈనెల 15వ తేదీన జరగబోయే సేవ్ ద గర్ల్ చైల్డ్ 2కే కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేద్దామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక క్లాత్ అండ్ మర్చంట్స్ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. శాసనసభ్యుడు అంటే ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాదు. సామాజిక చైతన్య కార్యక్రమాలు కూడా నిర్వహించాలనే ఉద్దేశంతో నా తండ్రి ధర్మారావు పేరిట 2005లో ఏర్పాటుచేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా పాలకొల్లు నియోజకవర్గంలో చేపట్టిన అనేక చైతన్య కార్యక్రమాల్లో భాగంగా 2014వ సంవత్సరం నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి సేవ్ ద గర్ల్ 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా పాలకొల్లు లోని గాంధీ బొమ్మలు సెంటర్ వద్ద తలపెట్టడం జరిగిందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత,జిల్లా కలెక్టర్ సి.నాగరాణి,రాష్ట్ర



టూరిజం కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కాట అమ్రపాలి, గాయకురాలు మధుప్రియ, బ్రహ్మముడి సీరియల్ నటి దీపిక రంగరాజన్,సినీనటి యాంకర్ చిత్రలేఖ,సినీ ప్లే బ్యాక్ సింగర్ బేబీ వేద వాగ్దేవి తదితరులు పాల్గొంటున్నారన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. సమావేశంలో కూటమి నాయకులు ఉన్నమట్ల కబర్ధి, బోనం నరసయ్య,జీవి, జానీ, పొట్నూరి శ్రీనివాస్, ధనాన్ని సూర్యప్రకాష్, ఎర్రంశెట్టి పద్మారావు,దీప్తి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వలి పాఠశాల క్రీడా స్థలం అభివృద్ధికి రూ.5 లక్షలు ప్రకటించిన తపన చౌదరి





**దెందులూరు,మేజర్‌న్యూస్:** కొవ్వలి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వవిద్యార్థి గారపాటి సీతారామాంజనేయ (తపన)చౌదరి కొవ్వలి ఉన్నత పాఠశాల క్రీడా స్థలం అభివృద్ధికి 5 లక్షలు రూపాయలను అందజేయనున్నట్లు తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ప్రకటించారు.కొవ్వలి గ్రామంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగాఆత్మీయ సమావేశంపాఠశాల ప్రధానోపాధ్యాయులు స్లనవ్ ఎస్ఎల్ఎన్విజి శర్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి గారపాటి సీతారామాంజనేయ చౌదరి పూర్వవిద్యార్థిగా హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల క్రీడా మైదానంలో నీళ్లు నిలువ ఉండటం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు ఆడుకోటానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గారపాటి చౌదరి దృష్టికి కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు తీసుకువెళ్లారు. ప్రభుత్వం నుండి క్రీడా మైదానం మరమ్మతులు చేసేందుకు ఎటువంటి నిధులు వచ్చే అవకాశం లేకపోవడంతో మైదానం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు రంగోలి. ట్యాగ్ ఆఫ్ వార్ తదితర పోటీలను నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం జిల్లా స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ బోర్డ్ పిడి జి.సత్యనారాయణ,ఎస్ఎన్ఆర్ చైర్మన్ వడ్లపట్ల శేషగిరిరావు, గ్రామ సర్పంచ్ ఇంతేటి మధులత, కమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వై.ఎన్. కళాశాలలో యువ ఉత్సవం ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**నర్సాపురం,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల లో నెహ్రూ యువ కేంద్రం జిల్లా కేంద్రం ఆధ్వర్యంలో ' జిల్లా యువ ఉత్సవం 2024 ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ , జిల్లా యువ కేంద్రం వారు వివిధ కళాశాలల విద్యార్థులలో పోటీ తత్వాన్ని వెలికితీయడానికై, వారి ప్రతిభను గుర్తించి దేశంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడానికి వారు సహకరిస్తున్నారని, కాబట్టి విధ్యార్థులైన మీరంతా ఈ వేదికను ఉపయోగించుకుని భవిష్యత్తులో మీరు మరింత ముందుకు వెళ్లాలని ఆశిస్తున్నా' నన్నారు. జిల్లా యువ కేంద్రం ఆఫీసర్ దూలం కిషోర్ మాట్లాడుతూ, 'భారత ప్రభుత్వం వారు విద్యార్థుల లోని ప్రతిభను,క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడానికి ఈ విభాగాన్ని ఏర్పాటు చేశారని, ఇప్పుడు ఇక్కడ ఏడు విభాగలందు పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. తదనంతరం ఏర్పాటు చేసిన వివిధ స్టాల్ లను సందర్శించి, సాంస్కృతిక కార్యక్రమాలనుజిల్లా కలెక్టర్ వీక్షించారు.పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందచేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, తాసిల్దార్ రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ఎం అంజయ్య, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనక రావు, డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ ఎస్. యాకోబు,తదితరులు పాల్గొన్నారు.